

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# సేద్యం బాగుంటే ప్రజలు బాగుంటారు

- తెలంగాణలో పచ్చదనం పెరిగింది
- యాసంగిలో ఆరుతడి పంటలు వేయాలి
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**ఖిల్లాఘణపురం, జనవరి 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆగారం గ్రామంలో బుధవారం మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆగారం గ్రామంలో రూ.21 లక్షలతో నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. ఆగారంలో సబ్ హెల్త్ సెంటర్ రూ.24లక్షల నిధులతో ఏర్పాటు చేయడానికి మంత్రి భూమి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2గ్రామాల మధ్య గ్రామస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి పల్లె దవఖానాలను సబ్ హెల్త్ సెంటర్‌ల రూపంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మండల పరిధిలోని కర్ణితాండాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచామని అన్నారు. నియోజకవర్గంలో 60 గ్రామీణ వైద్యశాలలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు వేశామని గుర్తు చేశారు. మరో రూ.7లక్షలతో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు మిగిలిపోయిన పనులను పూర్తి చేస్తామని అన్నారు. ఆగారం, కమలుద్దీన్‌పూర్ మధ్య రోడ్డును మరమ్మత్తులు చేపట్టి బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.1.10లక్షలతో మంచి వంతెన నిర్మాణానం అన్నారు. గతంలో నీళ్లలేక ఇబ్బందులు పడ్డామని నేడు ప్రతి గ్రామంలో సాగునీరు రావడంతో ఇండ్ల నిర్మాణం కోసం బునాదులు తీస్తుంటే నీళ్ల వస్తున్నాయని భవన నిర్మాన కార్మికులు తెలపడం ఆశ్చర్యాన్ని కలిగిసుతనందని అన్నారు. ఘణపూర్ మండలంలో కృష్ణ జలాలను తెచ్చి పచ్చదనాన్ని పెంపొందించి గ్రామాలను సస్యశ్యామలం చేసామన్నారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితో ప్రతి ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని గుర్తు చేశారు. రైతులు ఎప్పటికి వరి పంటనే వేయడం అలవాటు చేసుకోకూడదని పంట మార్పిడిలతో దిగుబడిని పెంచుకొని యాసంగిలో ఆరుతడి పంటలు వేయాలని సూచించారు. గతం ప్రభుత్వాలు చేయని విధంగా 8ఏళ్లలో సీఎం కేసీఆర్ తెలంగాణ ను అభివృద్ధి చేసి చూపించారని అన్నారు. తను మంత్రిగా ఉన్నా లేకపోయిన ప్రతినిమిషం నియోజకవర్గానికి రాష్ట్రానికి సేవ చేస్తూ మన ప్రాంతానికి మన ప్రాంత అభివృద్ధి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో సేద్యం బాగుంటేనే ప్రజలు బాగుపడతారని ఆర్థిక అభివృద్ధి సాధించడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. సాగునీటి రాకతో ప్రజల జీవనశైలిలో మార్పు తేవడంతో పాటు గొర్రెలు, బర్రెలు, పక్షులు భూమిపై బ్రతుకుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు బంధు, రైతు భీమాతో రైతులను ఆర్థికంగా ఆదుకుంటున్నామని అన్నారు. ప్రపంచానికి అన్నం పెట్టి రైతులు ఆకలి తీరుస్తున్నారని గుర్తు చేశారు. ప్రజల జీవనోపాధి మెరుపడిందని అన్నారు. ఆగారం గ్రామంలో 258 కుటుంబాలకు భూమి ఉందని ఇప్పటివరకు వారి ఖాతాలల్లో రూ.2కోట్ల2లక్షల30వేలు జమ అయ్యాయని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కళ్యాణలక్ష్మీ, మిషన్ భగీరథ పనులు చేపట్టి ర్నాష్టాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు చెక్ డ్యాం నిర్మాతంతో గ్రామంలోని చెరువుకు వచ్చే నీరు ఆగిపోయిందని రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రత్యేకంగా పైపులు ఏర్పాటు చేయాలని గుత్తేదారుకు సూచించారు. త్వరలోనే 2వ విడత గొర్రెల పంపిణీ చేపడతామని మంత్రి గొల్లకురుమలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ ఎంపీపీ కృష్ణా నాయక్, జడ్పీటీసీ సామ్యా నాయక్, పీఎసీఎస్ చైర్మెన్ మురళీధర్ రెడ్డి, మాజీ వ్యవసాయ కమిటీ చైర్మెన్ లక్ష్మారెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ శేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ నరేశ్, స్పెషల్ ఆఫీసర్ కొండల్‌రావు, టీఆర్ఎస్ నాయకులు విక్రం, ఆంజనేయులు గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



హెల్త్ సబ్ సెంటర్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి



సర్పంచ్ శేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న మంత్రి

## ప్రపంచాన్ని మార్చేశక్తి ఓటుకు ఉంది

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 25 ప్రభాతవార్త:** ప్రపంచాన్ని మార్చే శక్తి ఓటుకు ఉందని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తిరుపతయ్య అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సంధ్భంగా విద్యార్థినీ విద్యార్థులచే ర్యాలీని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి వైఎస్ఆర్ చౌక్‌లో జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీచైర్‌పర్సన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు చాలా విలువ ఉందని, ప్రభుత్వాలను మార్చేశక్తి ఓటు కలిగి ఉందని తెలిపారు. ఓటును దుర్వినియోగం చేసుకో కుండా మంచి వ్యక్తులకు ఓటువేసి ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా 18సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశం కాబట్టి ఎన్నికల ద్వారా మీరు అనుకున్న నేతను ఎన్నుకునే హక్కు మీకుఉందని అన్నారు. మొబైల్ ఫోన్‌తో ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా పూర్తివివరాలతో ఓటును నమోదు చేసుకోవచ్చన్నారు. విద్యార్థులు అందరు మీ హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చౌక్ పాత బస్టాండ్ నుండి మొదలుపెట్టి కృష్ణవేణి చౌక్ నుండి రాజీవ్‌మార్గ్ ద్వారా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీఓ రాములు, ఇంటర్ మీడియట్ కో ఆర్డినేటర్ హృదయరాజు, జడ్పీ సీఈఓ విజయనాయక్, డిప్యూటి సీఈఓ ముసాయిదా బేగం, ఇడి ఎస్సీ కార్పోరేషన్ రమేష్‌బాబు, శ్వేత ప్రియదర్శిని, డిపిఆర్ఓ చెన్నమ్మ, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

## కెటిఆర్ రాజకీయంలో బచ్చా..

- మోడీని విమర్శించే స్థాయి ఎక్కడిది
- మోడీ చిటికెన వేలుకున్న అనుభవం కూడా లేదు
- మీడియా సమావేశంలో బిజెపి నేత, మాజీ ఎంపి జితెందర్‌రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జితెందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త:** రాజకీయ జీవితంలో మోడీ అనుభవంలో కెటిఆర్ ఆయన చిటికెన వేలి గోటికి కూడా సరిపోరని, రాజకీయంలో కెటిఆర్ బచ్చా అని బిజెపి నేత, మాజీ ఎంపి జితెంరద్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. మహబూబ్‌గర్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా బిజెపి కార్యవర్గ సమావేశాలు పదాధికారుల సమావేశం విజయవంతమైనందుకు అందరికి, పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగళవారం నారాయణపేటలో జరిగిన సభలో కెటిఆర్ మాట్లాడుతూ బిజెపి నాయకులకు దమ్ముంటే మాట్లాడుతూ బిజెపి నాయకులకు దమ్ముంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇప్పించాలని డిమాండ్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భంగా జితెందర్‌రెడ్డి స్పందిస్తూ పాలమూరు ఎత్తిపోతల పథకానికి తప్పకుండా జాతీయహోదా ఇప్పిస్తామని స్పష్టం చేశారు. పాలమూరు ప్రాజెక్టుకు ప్రత్యేకంగా డిపిఆర్ తయారుచేసి నీటి కేటాయింపులు చేసి, ఒక క్రమపద్దతిలో నిజాయితీగా ప్రాజెక్టును రూపొందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఏర్పడేది డబుల్ ఇంజిన్ సర్కార్ అని, బిజెపి హయాంలోనే నియమ, నిబంధన ప్రకారం డిపిఆర్ తారు చేసి ప్రాజెక్టుకు జాతీయ హోదా తప్పకుండా ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. అపెక్స్ మీటింగ్‌లో తాను ఫ్లోర్ లీడర్‌గా ఉన్నప్పుడు తెలంగాణకు కృష్ణ జలాల వాటాలో 299 టిఎంసిలు చాలు అని సంతకం చేసింది నిజం కాదా అని కెటిఆర్‌ను ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక కృష్ణాజలాల్లో తెలంగాణకు 68 శాతం వాటా తప్పకుండా తీసుకొస్తామని పునరుద్ఘాటించారు. డొంక తిరుగుడు వ్యవహారం లేకుండా కేంద్రాన్ని ఒప్పించి నేటి వాటా తీసుకుంటామని స్పష్టం చేశారు. తెలంగాణకు కేటాయించిన 299 టిఎంసిల నీటిని సక్రమంగా వాడుకోలేని టిఆర్ఎస్ ప్రభుత్వం, దేశంలోని 70వేల టిఎంసిల నీటిని బిజెపి ప్రభుత్వం సక్రమంగా ఉపయోగించడం లేదంటూ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పాలమూరులో ప్రధాని మోడీ పోటీ చేస్తారంటే మీరందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. నిజంగా మోడీ ఇక్కడే పోటీ చేస్తే తెలంగాణ భవిష్యత్తు మారిపోతుందని, పాలమూరు, తెలంగాణకు టిఆర్ఎస్ పార్టీ పట్టిన దరిద్రం వదులుతుందని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా వస్తుందని , శంషాబాద్ నుంచి బెంగుళూరు వరకు ఇండస్ట్రియల్ కారిడార్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రలోభాలకు లొంగకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలి

- గద్వాల జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్



**గద్వాల టౌన్, జనవరి 25 ప్రభాతవార్త:** మనం వేసేఓటు మన పిల్లల భవిష్యత్తును నిర్ణయిస్తుందని, 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటుహక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారుల, సిబ్బందితో ఎస్పీ మాట్లాడుతూ మనం వేసే ఓట్లు మన పిల్లల భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని, 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు ఓటుహక్కును ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కులం, మతం, వర్గం, భాష ఎటువంటి ఒత్తిడులకు లోను కాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం అధికారులతో, సిబ్బందితో భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నామని అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కార్యాలయ ఏఓ సతీష్ కుమార్, ఎస్బీ, డిసి ఆర్బీ, సిసి ఎస్ ఇన్స్‌పెక్టర్లు శివకుమార్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్లు సిసి లోహిత్‌కుమార్, ఐటిసెల్ సిబ్బంది, డిసి ఆర్బీ సిబ్బంది, ఎస్బీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

- ఓటు ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి
- రాష్ట్రంలో ఎక్కువ ఓటరు నమోదు చేసిన జిల్లాగా వనపర్తి
- జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష



ఓటరు దినోత్సవంలో పాల్గొన్న నూతన ఓటర్స్ తో కలెక్టర్, జడ్పీ చైర్మన్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త:** ఓటు ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి ఓటర్ గా పేరు నమోదు చేసేలా అధికారులు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్మెన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం 2023ను పురస్కరించుకోని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషతో కలిసి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ నమోదు ప్రక్రియ శరవేగంగా జరుగుతుందని 18 సంవత్సరాలు పూర్తైన ప్రతి ఒక్కరు ఓటర్ గా తమ పేరును నమోదు చేయాలని ఆయన కోరారు. ఓటు హక్కుపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఓటర్ కార్డుకు ఆధార్ కార్డు నెంబర్ అనుసంధానం చేయాలని ఆయన అన్నారు. భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమనిఒక మంచి వ్యక్తిని ఎన్నుకునే హక్కు ఓటర్ మాత్రమే ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాల అధ్యక్ష పాలన గురించి ఓటు ప్రాధాన్యత గురించి ఆయన వివరించారు. మనదేశంలో యువత ఎక్కువగా ఉందని దేశ భవిష్యత్తును నిర్ధారించే హక్కు ప్రతి ఒక్క ఓటర్‌కు ఉందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ పేరును నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. మన జిల్లాలో ఓటర్ జాబితా ప్రకారం 2లక్షల22వేల611 మంది పురుషులు, 2లక్షల 20వేల183 మంది స్త్రీలు7 మంది ట్రాన్స్ జెండర్స్ మొత్తం 4లక్షల42వేల801 మంది ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందని ఆమె వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు ఫామ్-6(బి)పూర్తి చేసి ఓటర్లుగా 82% పూర్తి చేయడం జరిగిందని ఆమె సూచించారు. రాష్ట్రంలో ఎక్కువ ఓటర్ నమోదు చేసిన జిల్లాగా వనపర్తి నియోజకవర్గం ఉందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి అధికారులు, బూత్ స్థాయిఅధికారులు, ప్రజాప్రతినిధులు, ఎన్‌జీఓలు గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలని విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఓటర్ నమోదుకు సంవత్సరంలో 4సార్లు అవకాశం కల్పిస్తున్నట్లు జనవరి 1వ తేదీ జూలై తేదీన అక్టోబర్ 1వ తేదీ అవకాశం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. గతంలో జిల్లాలో జిల్లాలోని ఓటర్ నమోదు శాతం తక్కువగా ఉందని ప్రస్తుతం జాతీయ ఓటర్ నమోదు నిష్పత్తిని చేరుకుంటుంన్నామని ఆమె సూచించారు. ఎన్నికల సమయంలో 18 సంవత్సరాలు దాటిన వారందరు తప్పని సరిగా ఓటర్లుగా నమోదు అయితమ ఓటు హక్కును వినియెగించుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, డి.వేణగోపాల్, జిల్లా రెవెన్యూ అధికారి ని పద్మావతి, జిల్లా అధికారులు, జడ్పీటీసీలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- నారాయణపేట జిల్లా కోయ శ్రీహర్ష



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 25 ప్రభాతవార్త :** రాజ్యాంగం ద్వారా ప్రతి ఓటరుకు కల్పించిన ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవడం బాధ్యతగా భావించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించగా కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు ఓటు ప్రాధాన్యతను, వారి బాధ్యతను వివరించి చెప్పారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ఆయుధంగా మలుచుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తన ఓటును అర్హులైన అభ్యర్థికి వేసుకోవాలన్నారు. ఓటువేస్తే నాకేంటి లాభం అని అనుకోవద్దని సమాజంలో ఏదైనా మార్పును కోరుకునే వారు ఆ మార్పు జరగాలంటే తన ఓటు ద్వారానే సాధ్యపడుతుందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రతి సంవత్సరం జనవరి ఒకటవ తేదీని ప్రామాణికం చేసుకుని 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతకు ఓటరు జాబితాలో పేరు నమోదుకు అవకాశం ఇచ్చేవారని కాని ఎన్నికల సమయంలో చాలామంది యువత ఓటరుగా తమపేర్లు నమోదు చేసుకోలేకపోవడాన్ని గుర్తించి గత రెండు, మూడు సంవత్సరాల నుండి ప్రతి మూడు నెలలకు 1వ తేదీని ప్రామాణికం చేసుకుని 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత తన పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు నమోదు కొరకు ఫారం 6 ద్వారా కానీ ఆన్‌లైన్ ద్వారా కానీ మొబైల్ ఫోన్ ద్వారా సైతం నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. యువత అత్యధిక సంఖ్యలో తమ ఓటుక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఒకప్పుడు చదువురాని వారికి మహిళలకు ఓటుహక్కు ఉండేది కాదని కానీ భారతదేశంలో 18 సంవత్సరాలు దాటిన ప్రతిఒక్కరికి ఓటుహక్కు కల్పించడం జరిగిందన్నారు. ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామ్య దేశాలకు భారతదేశం ఒక దిక్సూచిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. మొదటిసారి ఓటుహక్కు పొందిన విద్యార్థులకు ఆర్డీఓ తన చేతుల మీదుగా ఎపిక్ కార్డులను అందజేశారు. ఓటు ప్రాధాన్యతపై పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో బహుమతులు పొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు ప్రధానం చేశారు. కార్యక్రమంలో బిసి సంక్షేమఅధికారి కృష్ణమాచారి, తహసిల్దార్ దానయ్య, జడ్పీ సీఈఓ జ్యోతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోనేరు సంస్థ ఆధ్వర్యంలో పశుగ్రాస విత్తనాలు పంపిణీ



**లింగాల, జనవరి 25 ప్రభాతవార్త:** మండలంలోని శాయిన్‌పేట గ్రామంలో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పాడి పశువులు గల రైతులకు పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేయడం జరగిందని కోనేరు సంస్థ డైరెక్టర్ సలీం అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 43 మంది రైతులకు మేలురకమైన రెండు రకాల పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేశారు. వివిధ రకాల పశుగ్రాసాల గురించి పశుగ్రాసాల వాటి యాజమాన్య పద్దతులపై సబ్సిడీలపై కోనేరు సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రీజినల్ ఫొడర్ స్టేషన్ రాష్ట్ర సంచాలకులు బణ్వీర్‌సింగ్ మాట్లాడుతూ హైదరాబాద్ గడ్డి క్షేత్రంలో 40 గడ్డి విత్తన రకాలు ఉన్నాయని, రైతులు అక్కడకు వచ్చి క్షేత్రాన్ని వీక్షించవచ్చని అన్నారు. శిక్షణ కూడా తీసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్, ఉపసర్పంచ్ ఇంద్రగౌడ్, కోనేరు సంస్థ సమన్వయకర్తలు పెద్దులు, చంద్రశేఖర్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు కృషి

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆల

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి25 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రోత్సహిస్తూ వారిలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడాప్రాంగణాలు ప్రారంభిస్తున్నట్లు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామంలో తెలంగాణ గ్రామీణ క్రీడాప్రాంగణాన్ని ఎమ్మెల్యే ఆల, జడ్పీ ఛైర్మన్ స్వర్ణ సుదాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇందుకోసం అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నదన్నారు. క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే అక్కడ ఉన్న యువకులతో కాసేపు వాలీబాల్ ఆడారు. క్రీడా ప్రాంగణంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మొక్కను నాటారు. దళితబంధు యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామంలో ముగ్గురు లబ్దిదారులకు దళితబంధు పథకం ద్వారా మంజూరైన మూడు యూనిట్లను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కాశిపాండ్యన్ అనే లబ్దిదారునికి డిజిపి సర్వే ఇన్స్ట్రుమెంట్ అనే లబ్దిదారునికి దళితబంధు పథకం ద్వారా మంజూరు అయిన ట్రాక్టర్‌ను అందజేశారు. బాలరాజు అనే లబ్దిదారునికి దళితబంధు పథకం ద్వారా మంజూరైన ఎవిఆర్ టెంట్‌హౌస్, సౌండ్, డెకరేటర్స్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో దళితబంధు లాంటి పథకం ఎక్కడ లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ముందు చూపుతో దళితుల అభ్యున్నతికి పాటుపడుతూ పథకాన్ని ప్రారంభించినట్లు గుర్తు చేశారు. దళితులు సరైన పద్దతిలో ఉపయోగించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం తాటిపర్తి గ్రామంలో యాదవ కమ్యూనిటి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలోఎంపిపి కదిరెశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బస్వరాజ్, సర్పంచ్‌లు వెంకటయ్య, యాదయ్య, జరీనాబేగం, కమలమ్మ, కౌన్సిలర్‌శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధుమండలాధ్యక్షుడు నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

## కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకు న్యాయం చేయండి

- గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్‌కు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి ఫిర్యాదు

**వనపర్తి ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త:** కానిస్టేబుల్, ఎస్ఐ పరీక్షల్లో దరఖాస్తుదారులకు పోలీస్ రిక్రుమెంట్ బోర్డు చేసిన తప్పిదాలకు నిరుద్యోగ యువతీ, యువకులు తీవ్రంగా నష్టపోయారని వెంటనే ప్రభుత్వం సమస్యను పరిష్కరించకపోతే ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాలను అడ్డుకుంటామని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనా రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం ఆయన కానిస్టేబుల్, ఎస్ఐ రాత పరీక్షల్లో జరిగిన అన్యాయంపై దరఖాస్తుదారుల తరుపున రాజ్‌భవన్ లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ను కలిసివినతి పత్రం అందజేశారు. 7 మల్టీపుల్ ప్రశ్నలకు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం మార్కులు కలపాల్సి ఉండగా అలా చేయకపోవడం వల్ల 70మంది అభ్యర్థులకు న్యాయం జరగలేదని, అభ్యర్థుల ఎత్తు విషయంలో 2018లో అర్హత సాధించిన వారు ప్రస్తుతం భ్రుత్వం విధించిన నిబంధనల వల్ల అనర్హులయ్యారని అన్నారు. న్యాయస్థానం అభ్యర్థులకు అనుకూలంగా ఆదేశాలు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకకోవడంతో రాష్ట్రంలో 30వేల మంది నిరుద్యోగ యువత నష్టపోయారని రన్నింగ్‌లోఅర్హత సాధించిన వారికి వెంటనే లాంగ్ జంప్ పరీక్ష పెట్టడంతోవారు విఫలమయ్యారని అలాంటి వారికి మెయిన్‌లో అవకాశం కల్పించాలని 18మంది అభ్యర్థులు వివిధ కారణా లతో ఆత్మహత్యలు చేసుకున్నారని వారి రూ.50లక్షల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని ఆయన గవర్నర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.



గవర్నర్ తమిళ సైకి వినతిపత్రం అందజేస్తున్న శివసేనా రెడ్డి

## మంత్రి కెటిఆర్‌కు అలంపూర్ ఎమ్మెల్యే వినతి

**ఇటిక్యాల, జనవరి 25 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా గ్రామ పంచాయతీని కొత్త మండలంగా ప్రకటించాలని ఆ పంచాయతీకి అన్ని వసతులు ఉన్నాయని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం మంత్రి కెటిఆర్‌నుకలిసి వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అయిజ మున్సిపాలిటీని అభివృద్ధి కోసం రూ. 30 కోట్లనిధులు మంజూరు చేయాలని నారాయణపేట జిల్లాకు వచ్చిన మంత్రి కెటిఆర్‌కు రాష్ట్ర హోంశాఖ మంత్రి మహిమూద్ అలీ సమక్షంలో కలిసి అలంపూర్ ఎమ్మెల్యే వినతి పత్రం ఇచ్చినట్లు ఎమ్మెల్యే అబ్రహం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ స్పందిస్తూ మీరు ఇచ్చిన వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి కెటిఆర్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే అబ్రహం వివరించారు.

## గుడిసె వాసులకు డబుల్ బెడ్‌రూం ఎప్పుడు ఇస్తరు?

**బిజినేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** గుడిసెలో నివాసం ఉంటున్న పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు బిఆర్‌ఎస్ ప్రభుత్వ నాయకులు ఎప్పుడు ఇస్తారని నాగర్‌కర్నూల్ బిజెపి అసెంబ్లీ నాయకుడు కొండ నాగేష్ ప్రశ్నించారు. మండలంలోని మహాదేవునిపేట గ్రామంలో ఇటీవల శ్రీశైలం యాదవ్ గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైంది. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసి పరామర్శించారు. గుడిసె బుగ్గిపాలై బంగారం, డబ్బు, ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ బిజెపి అసెంబ్లీ నాయకులు కొండ నాగేష్ వారి కుటుంబాన్ని సందర్శించి ఆర్థిక సాయం చేసి అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం బాధితులకు డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బిజెపి నాయకులు నారాయణచారి, కాటగౌని శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, రాముయాదవ్, పూసల బాలరాజు, పర్వతాలు తదితరులు ఉన్నారు.

## ఓటు వినియోగం మన కర్తవ్యం

**బిజినేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు వినియోగం మన కర్తవ్యం అనే అంశంపై ప్రిన్సిపల్ డా. మల్లికార్జున్ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. భారతదేశం ఫ్యూడలిజం నుండి స్వాతంత్ర్యం తరువాత ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. ప్రజాస్వామ్యానికి పునాది ఓటని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకుని ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా మన ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవచ్చని తెలిపారు. ఓటు అనేది ఐదు సంవత్సరాలు ఒక వ్యక్తి పదవిలో ఉండడానికి నీవు రాసిచ్చిన సంతకం అని, ఓటు నమోదు చేసుకోవడం, వినియోగించుకోవడం అనే వాటిపై చదువుకున్న విద్యార్థులుగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో ఉపన్యాసకులు కృష్ణయ్య, నాగరాజు, నాగలింగం, సుష్మ, శివ, బోధనేతర సిబ్బందియాదగిరి, రమేష్, రవికుమార్, హమీద్, పాండు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ జోగులాంబ అమ్మవారి ఆహ్వాన పత్రిక అందజేత

**అలంపూర్, జనవరి 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠం అయిన శ్రీశ్రీశ్రీ జోగులాంబ అమ్మవారి వార్షికోత్సవాల సందర్భంగా జనవరి 26వ 2023 వసంత పంచమి రోజున శ్రీశ్రీశ్రీ జోగులాంబ అమ్మవారికి సహస్ర ఘట్టాభిషేక సందర్భంలో జరిగే నిజరూప దర్శనం కార్యక్రమానికి హాజరవగలరని కోరుతూ మాజీ ఎంపి ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి డా. మంద జగన్నాథ్‌కు హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో ఆహ్వాన పత్రిక, అమ్మవారి ప్రసాదాలను అందజేసి ఆహ్వాన పత్రి అందజేశారు. జోగులాంబ ఆలయ కమిటి ఛైర్మన్ బెక్కెం శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ ఈఓ పురేందర్‌కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్‌శర్మ, ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడి మహిళ మృతి

**గండీడ్, జనవరి 25 ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడి ఓమహిళ మృతి చెందిన ఘటన గన్నేరు మండలంలోని కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన దొంగల మల్లమ్మ (44) ఉదయం సొంత పొలానికి వెళ్తున్న సమయంలో అక్కడే గ్రామానికి చెందిన ఓ ద్విచక్ర వాహనదారుడిని వెనకాల కూర్చుని వెళ్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి తలకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు 108లో జిల్లా ప్రభుత్వ కేంద్రానికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వారు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సైదయ్య తెలిపారు.

## ఘనంగా ఓటరు దినోత్సవం

**దేవరకద్ర, జనవరి 25 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కౌకుంట్లలో బుధవారం జీతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంపీడీఓ శ్రీనివాస్, తహశీల్దార్ శివరాజ్, ప్రధానోనాధ్యాయుడు అబ్దుల్‌హఖ్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్‌లతో పాటు అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, గ్రామ ఎద్దులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, జనవరి 25 ప్రభాతవార్త :** జిల్లా షెడ్యూల్డ్ కులా అభివృద్ధి శాఖ వనపర్తి లో 13వ జాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకోని ఎస్సీ కాలనీ లో పెద్దలు, వృద్ధులు 18 సంవత్సరాలు పూర్తి అయిన యువతీ యువకుల సమక్షంలో ఓటరు అవగాహన ఓటరు విలువల గురించి అవగాహన కల్పించి అందరు ప్రతిజ్ఞ చేశారు. ఓటర్స్ గే కార్యక్రమంలో వనపర్తి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని నుషిత, ఎఎస్‌సీడీఓ మల్లేశం, హెచ్‌డబ్ల్యూ జీసీ రాజు, కార్యలయ సిబ్బంది, ఎస్సీ కాలనీ పెద్దలు ఒదరు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు దుర్మణం

**వనపర్తి క్రైమ్, జనవరి 25 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి జాతీయ రహదారి 44పై జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మణం పాలైనట్లు ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కౌకుంట్ల మండలం పేరూరు గ్రామానికి చెందిన గోవిందమ్మ నాగన్న దంపతుల కుమారుడు శివ(25) హైదరాబాద్ లో డ్రైవర్‌గా పనిచేస్తుండేవాడు శివ అక్క నాగేశ్వరమ్మ బావ వెంకటయ్య లు కొత్తకోట పట్టణంలో నివాసం ఉంటున్నారు. ఈనెల 23న శివ తన అక్క దగ్గరకు కొత్తకోటకు వచ్చారు కొంతకాలంగా తాగుడుకుబానిసైన శివ పిచ్చిపిచ్చిగా తిరిగేవాడని మంగళవారం ఉదయం హైదరాబాద్ వెళ్తున్నానని శివ తన అక్కతో చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయాడని ఎస్ఐ తెలిపారు. నాగేశ్వరమ్మ తన భర్తకు ఫోన్ చేసి చెప్పిందని మంగళవారం అర్ధరాత్రి కొత్తకోట సమీపంలోని మదర్‌థెరిస్సా జంక్షన్ దగ్గర నేషనల్ హైవే 44పై గుర్తు తెలియని వాహనం ఢీకొని దుర్మరణం చెందాడని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహం శరీర భాగాలు చిందరవందరగా రోడ్డుపై పడి ఉండగా గుర్తు పట్టలేని విధంగా ఉండడంతో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ కి తరలించారు. బుధవారం ఉదయం వెంకటయ్య తన బావమర్ది శివకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ ఉండడంతో అనుమానం వచ్చి వనపర్తి మార్చురీలో గల మృతదేహం దగ్గరికి వెళ్లి పరిశీలించగా గుర్తించినట్లు మృతుడి బావ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర, జనవరి 25 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం 7 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ కందులకు అత్యధికంగా రూ.6869 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.6850 ధర పలికింది. అలాగే 15 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.6525 ధర పలికింది. అతితక్కువగా రూ.6409 ధర పలికింది. అలాగే 220 కింటాళ్ళ ఉల్లిని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ఉల్లికి అత్యధికంగా రూ.1610 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.950 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## 27 నుండి లక్ష్మీచెన్నకేశవస్వామిస్వామి బ్రహ్మోత్సవాలు

**దేవరకద్ర, జనవరి 25 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ లక్ష్మీ లక్ష్మీచెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 27 నుండిప్రారంభం కానున్నాయి. ప్రతి ఏడాది స్వామి వారి బ్రహ్మోత్సవాలను పట్టణ ప్రజలు ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. దీనికిగాను దేవస్థానంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

**స్వామి వారి విశేషోత్సవాలు:** దేవరకద్రలోని శ్రీ లక్ష్మీ లక్ష్మీచెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల విశేషోత్సవాలు ఈ విధంగా ఉన్నాయి. ఉత్సవాల మొదటిరోజు ఈ నెల 27న స్వామి వారి సన్నిధిలో పుణ్యాహవచనంతో ఉత్సవాలకు శ్రీకారం చుడుతారు. అలాగే అఖండ దీపారాధన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. అలాగే ఈ నెల 28న మూలమూర్తికి విశేషపర పంచామృతాభిషేకం, స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని నిర్వహిస్తారు. అఖండవచన కార్యక్రమాన్ని కూడ నిర్వహిస్తారు. 29న తెల్లవారుజామున స్వామి వారి మహారథోత్సవాన్ని నిర్వహిస్తారు. అలాగే మహాభిషేకం, అన్నసంతర్పణం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తలు కృష్ణాచారి, శ్రీనివాసచారిలతో పాటు అర్చకులు తెలిపారు. కావున పట్టణం ప్రజలు, భక్తులు, ఈ పూజా కార్యక్రమానికి అధికసంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.





# నేటి తెలంగాణ విద్యార్థులు అదృష్టవంతులు

**◆ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**



కేజీబీవీ పాఠశాల బిల్డింగ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి





రంగసముద్రంలో ఏర్పాటు చేసిన బోటింగ్‌లో మంత్రి నిరంజన్ రెడ్డి

**శ్రీరంగాపూర్, జనవరి 25 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. రూ.40అలక్షల వ్యయంతో నిర్మించిన సింగిల్ విండో గోదాం పు రూ.31లక్షలతో నిర్మించిన ఎమ్మాఆర్‌సీ భవన ప్రారంభోత్సవ అనంతరం రంగ సముద్రం రిజర్వాయర్ లో టూరిజమ్వారు ఏర్పాటు చేసిన బోటింగ్ ను ఆయన ప్రారంభించారు. తదనంతరం రూ.3కోట్ల35లక్షల వ్యయంతో మండల కేంద్రంలో నిర్మించిన కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తెలంగాణ విద్యార్థులు అదృష్టవంతులనీ, ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు దేశంలో ఒకటి రెండు రాష్ట్రాలు మినహా మిగతా రాష్ట్రల్లో ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఇన్ని వసతులు లేవనీ అన్నారు. పిల్లల్లో ఆలోచన, జ్ఞానం ఎక్కువగా ఉంటుంది వారి నుండి మనం ఎంతో నేర్చుకోవాలని గతంలో ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి వసతులు ఉండేవి కావని అన్నారు. ఎన్నో ఆటంకాలు, ఇబ్బందులుఎదుర్కొని విద్యను కొనసాగించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో వైద్యం విద్య, ఉపాధి రంగాల మీద ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ సైకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు విద్యలో రాణించాలని అన్నారు. తెలంగాణలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన దర్శనీయ స్థలాలు, పర్యాటక కేంద్రాలు తెలంగాణలో ఉన్నాయని అన్నారు. తెలంగాణ ఏర్పాటు తరువాత వాటి మీద ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు. సాగునీటి రాకతో ప్రతి ప్రాజెక్టు, పెద్దపెద్ద చెరువులు పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దబడ్డాయన్నారు. దేశంలోనే తెలంగాణ అత్యంత నాణ్యతమైన విద్యను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఒకప్పుడు చదువుకోవడానికి తగ్గ తరగతి గదులు కూడా లేకుండే అని కేసీఆర్ నేతృత్వంలో నేడు రాష్ట్రంలో కార్పోరేట్ కు ధీటుగా అన్ని వసతులు కేజీ టుపీజీ విద్యారంగాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసిన ఆయన సమాధానం చెప్పిన విద్యార్థులకు నగదు బహుతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయిత్రి పృధ్వీరాజ్, స్థానిక సర్పంచ్ వినిలల రాణి, పీఏసీఎస్ చైర్మెన్ జగన్నాథం నాయుడు, మండల రైతు బంధు అధ్యక్షుడు గౌడ నాయక్, పెబ్బేరు సింగిల్‌విండో చైర్మెన్ గౌనీ కోదండరామ్ రెడ్డి, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్.వెంకటస్వామి, కోఆప్షన్ సభ్యులు ఆరిఫ్, ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సురగౌని మహేష్ గౌడ్, పెబ్బేరు మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జలీల్, డీఈఓ రవీందర్, ఎంఈఓ జయరాములు, కేజీబీవీ ప్రిన్సిపల్ వాని, వివిధ గ్రామ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, ఉమ్మడి మండలాల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

**ఆరోగ్య తెలంగాణగా మార్చడం సీఎం కెసిఆర్ లక్ష్యం: ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత**



పల్లె దవాఖానాను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**ధరూర్, జనవరి 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మార్లబీడు గ్రామంలో రూ. 16 లక్షల వ్యయంతో నిర్మాణం చేసి పల్లె దవాఖానాను ఎమ్మెల్యే రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే, సర్పంచ్‌లు, నాయకులు, శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గ్రామీణ ప్రాంతాల్లో సరైన మౌలిక సదుపాయాలు లేక, వైద్య సదుపాయాలు లేక పేద ప్రజలు ఆరోగ్య పరంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనేవారు. రోడ్డు ప్రమాదం జరిగిన అపరేషన్ల కొరకు ఇక్కడ నుండి కర్నూల్‌కు హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లి చికిత్సను పొందేవారు. వీరిలో కొంతమంది మార్గమధ్యలోని ప్రాణాలను కోల్పోవారని, కాని తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని, వైద్యాలయానికి పెద్దపీట వేసి వైద్యారోగ్య శాఖమంత్రి హరీష్‌రావు నేతృత్వంలో కరోనా సమయంలో కూడా అన్ని రకాల వైద్యం అందజేశారు. దయాలసిస్ పేషంట్లకు ప్రత్యేకంగా చికిత్సను అందించడం జరిగిందన్నారు. అన్ని రకాల పరీక్షలను జిల్లా ఆసుపత్రిలో ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుంది. కావున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి గ్రామీణ ప్రాంతంలో నుంచి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యం అందుబాటులో ఉండాలని పల్లె దవాఖానా ఏర్పాటు చేసి అన్ని వసతులతో, సౌకర్యాలతో, వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణను ఆరోగ్య తెలంగాణగా ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుంది. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి నజీమున్నిసాబేగం, జడ్పీటిసి పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ సుజాత, ఎంపిటిసి, మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఈశ్వరయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాకీర్, శ్రీరాములు, శేషంపల్లి నర్సింలు, విజయ్, రాఘవేంద్రరెడ్డి, ఆనంద్, హనుమంతురెడ్డి, ధరూర్ మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

**◆ అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహం

**ఇటిక్యాల, జనవరి 25 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రామాలలో మౌలికవసతుల కల్పనకు కూడా నిధులు మంజూరు చేస్తుందని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. బుధవారం మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్లు నిర్మాణాలకు ఆయన భూమిపూజ చేశారు. అంతేకాక గ్రామంలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ ప్రహరీగోడ నిర్మాణానికి రూ. లక్షలతో చేపడుతుండగా భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ బిజెపి పార్టీ పాలిత రాష్ట్రాలలో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు లేవని అది జీర్ణించుకోలేక బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై చిన్నచూపు చూస్తుందని విమర్శించారు. తెలంగాణలో ఇప్పటికే ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు మ్యుమంత్రి కెసిఆర్ అందిస్తున్నారని అదేవిధంగా గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం, మౌలిక వసతులు కల్పించేందుకు సిసి రోడ్ల నిర్మాణం తెలంగాణ ప్రభుత్వం చేపడుతుందని అలంపూర్ నియోజకవర్గంలో ఏడు మండలాలలో ఐదుకోట్ల రూపాయల నిధులు సిసి రోడ్ల నిర్మాణం కోసం మంజూరైనట్లు ఎమ్మెల్యే వివరించారు. దళితబంధు పథకం ద్వారాగ్రామాలలో దళితులందరు ఒక గ్రూపుగా ఏర్పడి దళితబంధు పథకం పొందాలని, అలాగే సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం మూడు లక్షల రూపాయల నిధులు ఇస్తుందని వాటికి సంబంధించిన విధి విధానాలు మరో 10 రోజుల్లో రానున్నాయని అర్హులైన వారందరికి దళితబంధు, ఇండ్ల మంజూరు అవుతాయని ఎమ్మెల్యే అబ్రహాం వల్లూరు గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ ఏసన్న, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గ్రామ ఉపసర్పంచ్ గిడ్డారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు జయచంద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వీరన్న, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ గుమ్మ గోవర్ధన్, భారాసా పార్టీ నాయకులు గిరిధర్‌రెడ్డి, ధర్మారెడ్డి, వేణుగోపాల్ నాయుడు, రాజేశ్వర్‌రెడ్డి, రాంభూపాల్, చంద్రగౌడ్, యుగందర్‌రెడ్డి, శివుడు, కేశన్న, దానం కృష్ణ సాగర్, సూరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థీకృత నేరాలపై దృష్టి సారించాలి : డీజీపీ



నేర సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అపూర్వరావు, పోలీసు అధికారులు

**వనపర్తి క్రైమ్, జనవరి 25 ప్రభాతవార్త :** వ్యవస్థీకృత నేరాలపై దృష్టి సారించడంతో పాటు వాటిపి అదుపు చేయడానికి మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డీజీపీ అంజని కుమార్ పోలీసు అధికారులకు సూచించారు. బుధవారం డీజీపీ కార్యాలయం నుండి పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు కమీషనర్లు, జిల్లా ఎస్పీలతో నెలవారీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వనపర్తి జిల్లాలో కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను డీజీపీ కి జిల్లా ఎస్పీ అపూర్వరావు వివరించారు. పెండింగ్ లో ఉన్న కేసులను తగ్గించడం కోసం తీసుకుంటున్న చర్యలు డీజీపీ అభినందించారు. ఈ సందర్భంగా డీజీపీ అంజనీకుమార్ మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీస్‌శాఖ పారదర్శకంగా సేవలందిస్తు ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నిరు. దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళ్లడం ద్వారా తెలంగాణ పోలీసుల గౌరవం మరింత ఇనుమడించేలా పని చేయాలని ఆయన సేచించారు. ముఖ్యంగా నిఘా వ్యవస్తకు ప్రధాన సంపంక్తిగా మారిన సీసీ టీవీ ల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న సైతం, కమ్యూనిటి పోలింగ్ లో సీసీ కెమరాలను ఏర్పాటుకు మరింత ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉండాలనే లక్ష్యంతో సాంకేతికపరమైన సంస్కరణలు తీసుకురావాలని తద్వారా మంచి ఫలితాలు ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన సత్వర సేవలు అందించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డే భద్రతా ప్రమాణాలు పాటించడం అన్ని ప్రాంతాలలో ట్రాపిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు ప్రజలను సమన్వయం చేస్తూ వాటి అధిగమించేలా ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీసుశాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టికల్ అమలుపై క్షేత్రస్థాయిలో దృష్టిసారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు డీజీపీ ఆదేశించారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, డీఎస్పీ ఆనంద్ రెడ్డి, సీసీఎస్ సీఐ శ్రీనివాసాచారి, స్పెషల్ ఎస్ఐ జలేంధర్ రెడ్డి, డీసీఆర్బీ ఎస్ఐ రాము, కమ్యూనికేషన్ ఎస్ఐ అతిక్, డీసీఆర్బీ కానిస్టేబుల్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## శనగపల్లిలో స్మశాన వాటికను కాపాడాలి

**ఇటిక్యాల, జనవరి 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శనగపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న పాత స్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురికాకుండా చూడాలని బుధవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రుక్మందరెడ్డి ఆధ్వర్యంలో 30 మంది గ్రామస్తులు కార్యాలయంలో తహసిల్దార్ సుబ్రహ్మణ్యంను కలిసి ఫిర్యాదు చేశారు. గ్రామసర్పంచ్ ఇష్టానుసారంగా గ్రామపంచాయతీకి చెందిన స్థలాన్ని గుడులకు, చర్చిలకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తు న్నారని కాని ప్రభుత్వం కొత్తగా గ్రామ పంచాయతీ భవనం నిర్మిం చేందుకు గాను నిధులు మంజూరు కావడం జరిగిందని పాత స్మశాన వాటిక స్థలంలో ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు మాత్ర మే అవకాశం కల్పించేలా చూడాలని తహసిల్దార్‌ను గ్రామస్తులు కోరారు.

## జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం

**గండీడ్, జనవరి 25 ప్రభాతవార్త:** మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో జాతీయ బాలికల సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చిన్నారులకు, మహిళలకు పోషకాహారంతో పాటు సంరక్షణకు ఎన్నో పథకాలు తీసుకువచ్చిందని తెలిపారు. చిన్నారులకు ఆటపాటలతో విద్యను నేర్పించాలని సూచించారు. అనంరం టిఎల్ఎం ప్రదర్శన చేశారు. అనంతరం గండీడ్‌లో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ అరుణ జ్యోతి, ఎంపిపి మాధవి, ఎంపిడిఓ రూపేందర్‌రెడ్డి, సిడిపిఓ రాజేశ్వరి, సూపర్‌వైజర్లు రాధిక, అంగన్ వాడి టీచర్లు, ఆయాలు, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ప్రజల చేతిలో పాశుపతాస్త్రం

**రాజాపూర్, జనవరి 25 ప్రభాతవార్త:** భారత ప్రజాస్వామ్యంలో ప్రజలే పాత్రధారులని, ప్రజల చేతిలో పాశుపతాస్త్రం లాంటిది ఓటుహక్కు అని, విజ్ఞతతో ప్రజలు ఆలోచించి తమ అమూల్యమైన ఓటును వాడుకోవాల్సి ఉంటుందని రాజాపూర్ మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు సూచించారు. భారత ఎన్నికల సంఘాన్ని స్థాపించిన జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం రాజాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటరు విలువను తెలియజేస్తూ గ్రామ పురవీధుల గుండా విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఓటర్లుగా భారత పౌరులకు ఉన్న హక్కులు, బాధ్యతల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థుల చేత ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసిల్దార్ రాంబాయి, వైస్ ఎంపిపిమహిపాల్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు కప్పెరి బచ్చిరెడ్డి, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు అన్మగళ్ల నర్సింలు, కో ఆప్షన్ మెంబర్ అల్తాఫ్ బేగ్, నాయకులు శ్రీకృష్ణ, మిల్క్ నరసింహ, లింగం, ఉప తహసిల్దార్ భరత్‌కుమార్, ఆర్ఐ ఖదీర్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

**తెల్కపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** ఓటు వజ్రాయుధం లాంటిదని ఎంపిపి కొమ్ముమధు అన్నారు. బుధవారం సాయంత్రం జాతీయ ఓటు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని సిఎల్ఆర్ విద్యా సంస్థలో ఓటుహక్కుపై వియోజన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వయోజనులు తమ ఓటుహక్కును నమోదు చేసుకుని మంచి నాయకులను, మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వయోజన విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి మండల పురవీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి కొమ్ము మధుతో పాటు ఎంపిటిసి ఆర్. రమేష్, తహసిల్దార్ తబితారాణి, విద్యాసంస్థ కరస్పాండెంట్ వి. రాజమహేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఎస్. సందీప్‌కుమార్, అనంతసాగర్, సర్పంచ్ విష్ణు, టౌన్ అధ్యక్షులు బి. సత్యం, సురేష్, విద్యాసంస్థ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**లింగాల, జనవరి 25 ప్రభాతవార్త:** ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తన ఓటును వినియోగించుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని తహసిల్దార్ మునీరుద్దిన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో 18వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు తహసిల్దార్ కార్యాలయం నుండి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా తహసిల్దార్ మునీరుద్దిన్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరికి ఆర్టికల్ 324 ప్రకారం కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే బేధం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికి ఓటుహక్కు కల్పించినందున సమర్థులైన పాలకులను ఎన్నుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రజల చేత, ప్రజల కొరకు పనిచేసే ప్రజా ప్రభుత్వమే ప్రజాస్వామ్యం అని అన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారానే ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, నాయకులు, అధికారులు, పౌరులచే ఓటుహక్కు పవిత్రతను కాపాడుతామనే అంశంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఓటుహక్కు ప్రాముఖ్యత, వినియోగం, నమోదు వంటి అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పై సీతారాం నాయక్, ఏఆర్ఐ తిరుపతమ్మ, విఆర్ఎ సతీష్, ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు అరవింద్, ఉపాధ్యాయులు వెంకట్‌రాజు, అహ్మద్, కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**

**గద్వాల టౌన్, జనవరి 25 ప్రభాతవార్త:** గద్వాల మండల పరిధిలోని వీరాపురం గ్రామంలో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి హాజరయ్యారు. కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేసుకున్న వృద్ధులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్లద్దాలను అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎం కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకతీతంగా తెలంగాణ రాష్ట్రం అమలు చేసిన సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక నాయకుడు సీఎం కెసిఆర్ అని తెలిపారు. కెసిఆర్ ఆలోచనతో తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా మొదటి విడత కంటి వెలుగు ఆగస్టు 15, 2018 సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం జనవరి 18 సీఎం కెసిఆర్ చేతుల మీదుగా


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఖమ్మం నియోజకవర్గంలో ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రంలో అంధత్వానికి గురైన ప్రజల కంటి సమస్యలను తీర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఏ కంటి సమస్య ఉన్నవారైనా నివారణ మార్గాలను, అత్యున్నత నాణ్యత కలిగిన వైద్య ఖర్చు లేకుండా అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కంటి వైద్య శిబిరాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కంటి పరీక్షలతో పాటు ఉచితంగా మందులు, కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల సమయం నిర్వహించిందని దానిలోపే 60,70 రోజుల్లో గద్వాల నియోజకవర్గంలో 100శాతం కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానానికి ఉండే విధంగా ప్రతి ఒక్క అధికారి, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ, ఎంపిపి ప్రతాప్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ నారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, వెంకట్‌రాములు, చిన్నయ్య, సూర్య జగదీశ్వర్‌రెడ్డి, ఎంపిడిఓ, వైద్యులు, వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఐక్యత చైర్మన్



**వెల్దండ, జనవరి 25 ప్రభాతవార్త:** మృతుల కుటుంబాలకు ఐక్యత చైర్మన్ అండగా నిలుస్తున్నారు. మండలంలో పెద్దాపూర్ గ్రామానికి చెందిన చింతపల్లి అంజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రూ.5వేలను సమకూర్చి ఫౌండేషన్ సభ్యులకు అందించారు. బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులకు కాయితీ జయంత్‌రెడ్డి, నెంట రాజు, భిక్షపతితో పాటు ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, కొండలుయాదవ్, జగన్‌లతో పాటు ప్రసాద్‌లు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**వెల్దండ, జనవరి 25 ప్రభాతవార్త:** మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన బండ్ల జంగయ్య బుధవారం మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని బీఆర్ఎస్‌పార్టీ నాయకులు వావిళ్ల సంజీవ్‌కుమార్‌యాదవ్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బొల్లంపల్లి బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## చెర్కూర్‌కు పల్లె దవాఖాన మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**వెల్దండ, జనవరి 25 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామానికి పల్లె దవాఖాన మంజూరు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు జైపాల్‌నాయక్, గోపాల్‌నాయక్, గానుగట్టు తాండ సర్పంచ్ పత్యనాయక్‌లు బుధవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ చెర్కూర్‌లో పల్లె దవాఖాన ఏర్పాటు చేస్తే బర్కత్‌పల్లి, గానుగట్టుతాండ, కోనేటివాడ, బద్రిగానితాండ, ఇసుకబోడుతాండ, వంటెగుడిసేతాండతో పాటు నారాయణపూర్ గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుతాయని, ప్రజల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పల్లె దవాఖానను మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, సర్పంచ్‌లు వెంకటేశ్వర్‌రావు, దార్లకుమార్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



**వెల్దండ, జనవరి 25 ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీఓ మోహన్‌లాల్, తహసీల్దార్ చంద్రశేఖర్‌లు అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వెల్దండ మండల కేంద్రంలో ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీడీఓ మోహన్‌లాల్, డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాస్‌లు ఓటర్ నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని న్యాయమైన పాలన కోసం తమ ఓటును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రేవంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు గిరి, అల్తాఫ్, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 30న టెంకాయల వేలం

**వెల్దండ, జనవరి 25 ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా విరజిల్లుతున్న అంబరా మలింగేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 30నాడు మధ్యాహ్నం 1గంటలకు టెంకాయల వేలంతో పాటు స్వామి వారి ప్రసాదం వేల పాట నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ మధుసూదన్‌రావు, కార్య నిర్వహణాధికారిలు తెలిపారు. టెంకాయ వేలంలో పాల్గొనే వారు రూ.20వేలు, లడ్డు, పులిహోర ప్రసాదం రూ.20వేలు, తలనీలాల వేలంలో రూ.5వేలు చెల్లించి పాల్గొనాలన్నారు.

## కొత్ర గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**వెల్దండ, జనవరి 25 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కొత్ర గ్రామానికి చెందిన రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని కొత్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్‌రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 9రకాల నిత్యావసర సరుకులతో పాటు ఒక బియ్యం సంచిని అందించారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కదారి రవీందర్‌యాదవ్, భూత్కురి మల్లేష్, వెంకటయ్య, అర్జున్, కదారివీరేందర్‌యాదవ్‌తో పాటు నిరంజన్ తదితరులు ఉన్నారు.



# ఉత్తమ సేవలకు పురస్కారాలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త:** గత రెండు సంవత్సరాలుగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పతకాలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాకు 32 అధికారులకు పోలీసు సేవాపతకం, ఐదుగురు అధికారులకు ఉత్కృష్ట సేవా పతకం, నలుగురు అధికారులకు అతి ఉత్కృష్ట సేవా పతకాలు వచ్చాయి. ఆ పతకాలను ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పతకాలు పొందిన అధికారులకు ప్రధానం చేశారు. అలాగే స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఒక్క పోలీసు అధికారికి అనగా హోంగార్డు నుంచి ఉన్నతస్థాయి అధికారి వరకు పతకాలను ప్రధానం చేశారు. ఆ పతకాలను ఎస్పీ కొంతమంది అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పతకాలు అందుకున్న అధికారులకు అభినందనలు తెలియజేసి, అదే స్ఫూర్తితో ఉన్నత సేవలను కొనసాగించాలని కొనియాడారు.

**సేవా పతకాలు పొందిన అధికారులలో:** ఏఆర్ డీఎస్పీ టి. శ్రీనివాసులు, ఎస్సైలు పెంటోజీ, యాదయ్య, ఆంజనేయులు, ఎఎస్సైలు భూపాల్‌రెడ్డి, మల్లయ్య, శ్రీనివాసులు, తుల్జారాం, హెచ్‌సిలు కృష్ణయ్య, మోహన్‌రావు, శ్రీనివాసులు, సంపత్‌కుమార్‌గౌడ్, అశోక్‌రావు, రషీద్‌ఖాన్, యాదయ్య, తిరుపతయ్య, నర్సింలు, ధనుంజయులు, ఇసాక్, నయీముద్దీన్, రామేశ్వర్‌రెడ్డి, వెంకటయ్య, దౌలిసహబ్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి,


అవార్డు పొందిన పోలీస్ అధికారులతో ఎస్పీ వెంకటేశ్వర్లు

సత్యనారాయణ, శ్రీనివాసులు, శేఖరయ్య, సత్యన్న, లక్ష్మయ్య, బాలయ్య, ప్రకాష్‌లు ఉన్నారు.

**ఉత్కృష్ట పతకాలు పొందిన అధికారులలో:** ఎఎస్సై లక్ష్మయ్య, హెచ్‌సి నగేష్, జి. రవిందర్, పిసిలు అశోక్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, అతి ఉత్కృష్ట సేవా పతకాలు పొందిన అధికారులలో డబ్ల్యుఎఎస్సై పద్మలత, హెచ్‌సిలు రామేశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, హేమ్లా, 75వ స్వాతంత్ర దినోత్సవ పతకాలు అందుకున్న అధికారులలో అదనపు ఎస్పీ ఎ. శ్రీరాములు, డీఎస్పీలు టి. మహేష్, ఆదినారాయణ, వెంకటరమణారెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాసులు, ఇన్స్‌పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు ఉన్నారు.

# గార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలి

**◆మండల సాధన సమితి నేత ఎం. రాముునాయక్**

**కోయిల్‌కొండ, జనవరి 25 ప్రభాతవార్త:** గార్లపాడు గ్రామాన్ని వెంటనే నూతన మండలంగా ప్రకటించాలని మండల సాధన సమితి జెఎసి కన్వీనర్ ఎం. రాముునాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల సాధన కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి మూడోరోజుకు చేరుకున్న సందర్భంగా రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కోయిల్‌కొండ మండలం అతిపెద్ద మండలంగా ఉందన్నారు. దీంట్లో 15,16 గ్రామాలను కలిపి గార్లపాడును నూతన మండలంగా ప్రకటించాలని ఆయన పేర్కొన్నారు. గార్లపాడు మండలంగా ఏర్పడడానికి అన్ని అర్హతలు కలిగి ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థలం ఇవ్వడానికి గ్రామంలోని ఎంతో మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం జరిగిందన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం గార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవలే కాలంలో జిల్లాలో అనేక గ్రామాలు చిన్న మండలాలుగా ఏర్పడ్డాయన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు, ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని గార్లపాడును మండలంగా ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులకు ఆయన విజ్ఞప్తి చేశారు. గార్లపాడును మండలంగా ఏర్పాటు చేసి చరిత్రలో నిలిచి


నిరాహార దీక్షలో మాట్లాడుతున్న మండల సాధన సమితి నేత ఎం.రాముునాయక్

పోవాలన్నారు. మండల సాధన కోసం రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న వారికి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు షమీం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో మండల సాధన సమితి కో కన్వీనర్ వెంకట్రామిరెడ్డి, గార్లపాడు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దస్తగిరి, మరో మాజీ సర్పంచ్ శ్రీహరిగౌడ్, ఉపసర్పంచ్ రామకృష్ణరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పేట నారాయణ, దమాయపల్లి కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, రాజు, కేశవాపూర్ నరేష్‌చారి, రాజునాయక్, తండావార్డు సభ్యులు శ్రీరామ్ పవర్, అభంగపట్నం కాంగ్రెస్‌నేత సి. నారాయణ, చంద్రశేఖర్‌లు ఉన్నారు.

# యువత ఎన్నికల్లో ప్రలోభాలకు లొంగకండి

**ఇటిక్యాలలో ఘనంగా 13వ జాతీయ ఓటరు దినోత్సవం**

**ఇటిక్యాల, జనవరి 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో 13వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకను ఘనంగా జరిపారు. అందులో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలు అయిన 28,29 కేంద్రాలలోని ముగ్గురు సీనియర్ సిటిజన్లను తహసిల్దార్ సుబ్రహ్మణ్యం శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అంతేకాక 13వ జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని తహసిల్దార్ కార్యాలయం ముందు అధికారులు, సిబ్బంది ఓటర్లతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞలో భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిస్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్నామని అధికారులు, బూత్ లెవల్ అధికారులు, ఓటర్లు కలిసి ప్రతిజ్ఞ చేశారు. అదే విధంగా మండల పరిధిలోని 49 పోలింగ్ కేంద్రాల దగ్గర ముగ్గులు వేసి బిఎల్ఓలుగా విధులు నిర్వహిస్తున్న అంగన్


జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్లను ఘనంగా సన్మానించిన తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, అధికారులు

వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ నందిని, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐలు సుదర్శన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్, జూనియర్ అసిస్టెంట్లు శోభారాణి, అనిత, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, విఆర్ఎలు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదివితే ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చు

**● డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి**

**గండీడ్, జనవరి 25 ప్రభాతవార్త:** విద్యార్థులు చిన్నప్పటి నుండి ఇష్టపడి చదివితే ఐఎఎస్, ఐపిఎస్ లాంటి ఉన్నతోద్యోగాలు సాధించవచ్చని డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం మహ్మదాబాద్, గండీడ్ మండలాల్లో నంచర్ల, జూలపల్లి, కొంరెడ్డిపల్లి, మహ్మదాబాద్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో బిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు మండలస్థాయి నిష్ణాతులైన నిపుణులతో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సూచించారు. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఫౌండేషన్ తరపున నగదు అందజేయనున్నట్లు తెలిపారు.


విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

అనంతరం నంచర్ల బస్టాండ్‌లో శాశ్వతంగా ప్రయాణీకులు కూర్చునేందుకు కుర్చీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమితి కన్వీనర్ గిరిధర్‌రెడ్డి, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ జంగళ వెంకటయ్య, బెస్తరాజేశ్వర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటింటా కంటి వెలుగులు: ఎమ్మెల్యే ఆల

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమంతో కంటి వెలుగులు నిండుతున్నాయని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని గోప్లపూర్‌లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలు, మందులు అందజేయడంతో పాటు శస్త్ర చికిత్సలు చేస్తామన్నారు. రాష్ట్రంలో నివారణే లక్ష్యంగా ప్రతి ఊరిలో కంటి వెలుగు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కదిరి శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్, అధికారులు, స్థానిక



ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీలో ఓటరు దినోత్సవం


పాలమూరు విశ్వవిద్యాలయంలో ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధ్యాపక బృందం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని బండమీదిపల్లి వద్ద పాలమూరు విశ్వ విద్యాలయంలో జనవరి 25 ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కల్పించారు. జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ప్రవీణ, ముఖ్య అతిథిగా అనురాధ, కామర్స్ విభాగాధిపతి అర్జున్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటరు నమోదుపై ప్రతిజ్ఞ చేయించారు. 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటుహక్కు వజ్రాయుధమని ఓటు హక్కుతోనే ప్రభుత్వాలను మార్చే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులువినోద్, సుధా, సురేష్, వెంకటేష్, నాగసుధా, జావేద్, రంగప్ప పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్


ప్రమాణం చేస్తున్న మున్సిపల్ చైర్మన్, అధికారులు

**గద్వాల టౌన్, జనవరి 25 ప్రభాతవార్త:** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, జాతీయ ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ భారతదేశ పౌరుడనైన నేను ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛ, యువత నిస్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతానని మతం, జాతి, ప్రాంతం, కలం, వర్గ, భాషా లేదా ఎటువంటి ఒత్తిదులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఓటు హక్కును వినియోగించుకుంటే మన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకున్నట్లేనని అన్నారు. సమాజంలో ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజాస్వామ్యం మనుగడకు సాగించాలంటే ప్రతిఒక్కరు ఓటుహక్కను వినియోగించు కోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సింహ, కౌన్సిలర్లు నరహరి శ్రీనివాసులు, శ్రీమన్నారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొట్టు సుధాకర్, నాయిబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు, పార్టీ యువనాయకులు భగీరథవంశీ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోమాల్ సర్పంచ్‌పై బండి సంజయ్‌కు ఫిర్యాదు



**నవాబ్‌పేట, జనవరి 25 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గం నవాబ్‌పేట మండలం, పోమాల్ గ్రామ పంచాయతీలో గతకొన్ని నెలల నుండి రూ. 50 లక్షల అవినీతికి పాల్పడిన సర్పంచ్‌పై పోరాటం చేస్తున్న బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ బిజెవైఎం నవాబ్‌పేట మండల అధ్యక్షులు ఆంజనేయులు మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బండి సంజయ్‌కు పోమాల్ సర్పంచ్ అవినీతిపై ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడతానని బండి సంజయ్ తెలిపారు. కలెక్టర్ వారంలోగా స్పందించకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించామని రామకృష్ణ, అంజిలు బండి సంజయ్‌కు తెలిపారు. దీనిపై వారం రోజుల్లో ఎటువంటి చర్యలు కలెక్టర్ తీసుకోకపోతే జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ధర్నాలు చేయమని బండి సంజయ్ సూచించినట్లు తెలిపారు. భవిష్యత్తు కార్యక్రమాలకు భారతీయ జనతా పార్టీ ప్రతిఒక్క కార్యకర్త మాకు అండగా ఉండి తెలంగాణలో ఉన్న అవినీతి సర్పంచ్ అందరికి ఒక గుణపాఠం అయ్యే విధంగా అవినీతి సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**నవాబ్‌పేట, జనవరి 25 ప్రభాతవార్త:** నిన్నటిదాకా అందరి మేలు కోరి అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని కారుకొండ గ్రామానికి చెందిన మైనొద్దిన్ కూతురు వివాహానికి ఖర్చుల నిమిత్తం బుధవారం ప్రముఖ న్యాయవాది కారుకొండ గ్రామానికి చెందిన పోలీసు విక్రమ్ దంపతులు రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనొద్దిన్ అనారోగ్యంతో చనిపోవడం ఆయన కుటుంబానికి తీరని లోటన్నారు. ఎల్లప్పుడూ మైనొద్దిన్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. రూ.25 వేల నగదును మైనొద్దిన్ భార్య కు అందజేశారు.


వివాహానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## టిఆర్ఎస్ సభ విజయవంతం

**కోయిల్‌కొండ, జనవరి 25 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మంత్రి కెటిఆర్ బహిరంగ సభను విజయవంతం చేసినందుకు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, నేతలకు, ప్రజలకు, మహిళలకు, పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి కృషితో నారాయణపేట నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలి

**గండీడ్, మహ్మదాబాద్, జనవరి 25 ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ ఓటును నమోదు చేసుకోవాలని గండీడ్, మహ్మదాబాద్ తహసిల్దార్లు జ్యోతి, ఆంజనేయులు అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటరుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటుతోనే అసలైన ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందని తమకు అనుకున్న వ్యక్తులను ఎన్నుకునేందుకు అవకాశం ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.



## ఆకృతి అధ్యక్షులు సుధాకర్‌కు అభినందనల వెల్లువ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త:** పుట్టిన ఊరిని మరిచిపోకుండా, తాను చదువుకున్న పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు గత 17 సంవత్సరాలుగా నగదు రూపంలో ప్రతి యేటా స్కాలర్‌షిప్స్ ఇస్తున్న నాగర్‌కర్నూల్ జిల్లా శ్రీపురం గ్రామానికి చెందిన తెలంగాణలోని ప్రముఖ కళాశాల సంస్థ ఆకృతి అధ్యక్షులు ఆకృతి సుధాకర్‌ను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, జిల్లా ఎస్పీ మనోహర్‌లు అభినందించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శ్రీపురం గ్రామ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతిలో 9.7 గ్రేడ్ మార్కులతో మొదటి స్థానంలో వచ్చిన మౌనికకు రూ.5వేలు, రెండవ ర్యాంక్ సాధించిన కల్పనకు రూ.3వేల నగదుతో పాటు శాలువాలతో పాటు ప్రశంస పత్రం నిర్వాహకుల తరుపున జిల్లా కలెక్టర్ అందించి ప్రశంసించారు. మరింత కష్టపడి చదివి గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని అకాంక్షించారు. కార్యక్రమంలో ఆకృతిసుధాకర్‌తో పాటు ఆయన సోదరులు పి.రాంమోహన్‌రావు, పీ.రాంకిషన్‌రావు, పి.రఘునందన్‌రావు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## నిరుపేద ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు వచ్చే వరకు పోరాడుదాం!




**వనపర్తి టౌన్,జనవరి 25 ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయదలచుకున్న దళిత బంధును ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా జిల్లా పాలన అధికారుల పర్యవేక్షణలో గ్రామా సభల ద్వారా అర్హులైన నిరుపేద దళిత కుటుంబాలను ఎంపిక చేసి 2022-23 డబ్జెట్‌లో కేటాయించిన రూ.17.700 కోట్లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు భగత్ కోరారు. రెండు నెలలు దాటితే ఈ బడ్జెట్ కాలం ముగుస్తుందని ప్రకటించిన డబ్జెట్ కాగితాలకే పరిమితమైందని అన్నారు. రాబోయే కాలం ఎన్నికలు ఓట్ల ప్రకటనలకే పరిమితం అనే అపోహ దళితుల్లో అవహించక ముందే హైకోర్టు సూచన మేరకు దళితబంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా లబ్దిదారులను గుర్తించి నిధులు విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర టకమిటీ సభ్యుడు వెంకట్ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు గంధం గట్టన్న, జిల్లా సమాయ కార్యదర్శి రాజేష్, జిల్లా నాయకులు డి.చంద్రశేఖర్, మల్లేష్, నరసింహ, వడ్డెమాను, రాజు, వెంకటేష్, శాంతన్న, మల్లేష్, రవి, బరిగెల మల్లేష్, బాలకృష్ణ, ఎం.శేఖర్, చింతకుంటస్వామి, గోవర్ధనగిరి రవి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సీఐ ప్రవీణ్ కుమార్‌ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

**వనపర్తి టౌన్,జనవరి 25 ప్రభాతవార్త:** వనపర్తి సీఐగా 3 సంవత్సరాలు మంచిగా పనిచేసి రాచకొండ పోలీస్ కమీషనరేట్ కు బదిలీపై వెళ్తున్న సీఐ ప్రవీణ్ కుమార్ ని మంత్రి నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. అందరి మన్ననలు పొంది వనపర్తి పట్టణంలో మంచి పేరు తెచ్చుకున్న సీఐ ప్రవీణ్ కుమార్ సేవలు మళ్లీ వనపర్తి ప్రాంతానికి అవసరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, వైస్ చైర్మెన్ శ్రీధర్, మార్కెట్ చైర్మెన్ రమేష్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వరరావు, జాత్రు నాయక్, మధులత, కోళ్ల వెంకటేష్, వజ్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 26న జిల్లా కేంద్రంలో ట్రాక్టర్ ర్యాలీ

**వనపర్తి టౌన్,జనవరి 25 ప్రభాతవార్త:** తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో సీఐటీయు జిల్లా కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకునే సందర్భంగా రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నేటికి అమలు చేయడంలేదని కేంద్ర ప్రభుత్వం మోస పూరిత ఆలోచనలతో రద్దు చేసిన మూడు నెలల చట్టాలను మరో రూపంలో అమలు చేస్తుందని స్వామినాధన్ కమీషన్ సిఫార్సుల అమలు చేయాలని మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని విద్యుత్ చట్ట సవరణ రద్దు చేయాలని దీనికి నిరసనగా వనపర్తి జిల్లా కేంద్రంలో నేడు ఉదయం 11గంటలకు అంబేద్కర్ చౌరస్తా నుండి మర్రికుంట పాల కేంద్రం వరకు ట్రాక్టర్స్ ర్యాలీ ఉంటుంది కాబట్టి రైతులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, నాయకులు మద్దిలేటి, లక్ష్మణ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




## డంపింగ్ యార్డు స్థల పరిశీలన



**అమరచింత,జనవరి 25 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలో డంపింగ్ యార్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సెన్ వి.మంగమ్మ నాగభూషణ్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ జీ.ఎస్ గోపి, మున్సిపల్ కమీషనర్ మహ్మద్ ఖాజా, కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, బుధవారం అమరచింత శివారులోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డంపింగ్ యార్డు, ఎఫ్ఎస్‌టీపీ మలబురద శుద్ధ కార్మాగారం పనులను త్వరలో చేపడతామని మున్సిపల్ చైర్‌పర్సెన్ వి.మంగమ్మ తెలిపారు.

## వైఎస్ఆర్‌టీపీ తెలంగాణ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కె.వెంకటేశ్వర్లు నియామకం

**వనపర్తి టౌన్,జనవరి 25 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి జస్వంత్ రెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శిగా అమరచింత దుబాయ్ మైనుద్దీన్ కు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వనపర్తి జిల్లా ప్రదాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు నియామకపత్రం అందజేశారు. జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా అమరచింత సైకిల్ కురుమన్న కు, జిల్లా యూత్ అధ్యక్షుడు బొడ్డుపల్లి సతీష్ కుమార్ నియామన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చాణక్య, తేజ, తదితరులు పాల్గొన్నారు.

## పేరూర్‌లో నగరసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**దేవరకద్ర,జనవరి 25 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం పేరూర్‌లో బుధవారం 2023 ఏడాది నగరసంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నగరసంఘం అధ్యక్షుడు ప్రణీల్‌చందర్ సూచన మేరకు గ్రామంలోని ప్రతి నగరబందువు ఇంటికి ఈ క్యాలెండర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నరగసంఘం ఉపాధ్యక్షుడు ఆర్‌సి.శ్రీనివాస్,గ్రామ సంఘం అధ్యక్షుడు చిలుక అంజనేయులు,గౌరవ సంఘం అధ్యక్షుడు రాంచంద్రయ్య,సంఘం సభ్యులు అంజనేయులు,శ్రీనివాస్,సతీష్,వెంకటయ్య,యాదవ్,చదువు అంజనేయులు,గోపాల్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త:** రాజ్యాంగం ద్వారా ప్రతి ఓటరుకు కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం బాధ్యతగా భావించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌ఖుమార్ అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఊయ్యలవాడలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను, వారి బాధ్యతను వివరించి చెప్పారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఆయుధంగా మలుచుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటును అర్హులైన అభ్యర్థికి వేసుకోవాలన్నారు. ఓటు వేస్తే నాకేంటి లాభమని అనుకోవద్దని, సమాజంలో ఏదైనా మార్పు జరగాలంటే తన ఓటు ద్వారానే సాధ్య పడుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం 1947లో వస్తే 1950 జనవరి 25వ తేదీన ఎన్నికల కమీషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అందుకే ఈ రోజును జాతీయ ఓటర్ దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటా మన్నారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. మొదటి సారి ఓటు హక్కు పొందిన విద్యార్థులకు కలెక్టర్ తన చేతుల మీదుగా ఎపిక్ కార్డులను అందజేశారు. ఓటు ప్రాధాన్యతపై పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, వ్యక్తిత్వ పోటీల్లో మొదటి బహుమతి పొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలతో పాటు మెమోంటోను ప్రధానం చేశారు. కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, బీసీ సంక్షేమఅధికారి అనిల్‌ప్రకాష్, డీపీఆర్ఓ సీతారాం, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, ఏఓ శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

**ఓటు హక్కు వజ్రాయుధం: బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్**

భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కును ఒక వజ్రాయుధమని నాగర్‌కర్నూల్ బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించారు. బీసీ వెల్ఫేర్ అధికారి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



**ఘనంగా ఓటర్ దినోత్సవం:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ సైన్స్ కళాశాలలో ఓటర్ డే సందర్భంగా విద్యార్థులు మరియు అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. అనంతరం కళాశాలలో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమైనదని, దేశ భవిష్యత్తులో ఓటర్ చేతిలో ఇమిడి ఉంటుందని, నిజమైన నాయకుడిని ఎన్నుకోవడానికి ఓటు అనేది ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

**కల్వకుర్తి, జనవరి 25 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడ ఓటింగ్‌పైనే ఆధారపడి ఉంటుందని మున్సిపల చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన ఓటు హక్కును దుర్వినియోగపర్చకుండా విలువైన ఓటు హక్కుతో తమ ప్రభుత్వాలను ఎన్నుకొని గ్రామాలాభివృద్ధి కోసం పాటు పడాలని ఆయన సూచించారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి పురపాలక సంఘం కార్యాలయంలో బీఎల్‌ఓలతో, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బందితో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటుకు, సీసాకు అమ్ముడుపోకుండా ఓటర్లు నిజాయితీగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది

**● వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**వనపర్తి ప్రతినిధి,జనవరి25 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం కొనసాగుతున్నదని అదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష ఆదేశించారు. బుధవారం వనపర్తి పట్టణంలోని ఆర్‌డీఓ కార్యాలయంలో పాత్రికేయులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కంటి వెలుగు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర సీఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక కంటి వెలుగు కార్యక్రమాలు జిల్లాలో చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 19వ తేదీ నుండి జూన్ 14వ తేదీ వరకు 100రోజుల కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లాలో కంటి పరీక్షలు దిగ్విజయంగా కొనసాగుతుందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ.20వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 3వేల 100అద్దాలను అందించడం జరిగిందని సుమారు 400 మందికి ప్రిస్కిప్షన్ అందించడం జరిగిందని ఆమె వివరించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు పూర్తైన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకునే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో కార్యక్రమం చాలా చక్కగా కొనసాగుతుందని ఇదే స్ఫూర్తితో 100రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని ఆమె ఆదేశించారు. పాత్రికే యుల ప్రత్యేక కంటి వెలుగు కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆమె కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రవి శంకర్, ఏఓ సాయినాథ్ రెడ్డి, డీపీఆర్ఓ రషీద్, ప్రింట్, ఎలక్ట్రానిక్, మీడియా ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

## వ్యవసాయ మార్కెట్లో ధరల పట్టికను పెట్టి అవినీతిని నిర్మూలించాలి

**వనపర్తి రూరల్,జనవరి 25 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా రైతు సంఘం కార్యదర్శి ముమ్మడి పరమేశ్వర ఆచారి ఆధ్వర్యంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి పల్లీ రేటు రోజువారీగా బోర్డు పై ఏ గ్రేడ్, బిగ్రేడ్ రేటు రాయాలని అధికారులకు విన్నవించిన నేటి వరకు అమలు చేయకుండా అధికారులు వ్యవహరిస్తున్నారు. రైతు శ్రమించి పండించిన పంటకు మద్దతు ధరల లేక మార్కెటన వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరును చూస్తే రైతును నట్టేట ముంచే విధంగా వ్యవహరిస్తున్నారు. వనపర్తి మార్కెట్ ను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి వనపర్తి వ్యవసాయ మార్కెట్‌ను ఇంటర్నేషనల్ మార్కెట్ గా తీర్చిదిద్దాలని ఉన్న అధికారులు మాత్రం వారి ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రేట్ల బోర్డు ఏర్పాటు చేసి మైక్ లో రేట్లు అనౌన్స్ చేయాలని అదే విధంగా రైతులకు రూ.5 భోజనం తాగడానికి నీరు ఏర్పాటు చేయాలని రైతులు పండించిన పల్లీకి సరైన రేటి ఇవ్వాలని వెంటనే దీనిపై మంత్రి స్పందించి మార్కెట్‌లో జరుగుతున్న అవినీతిపై అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నారాయణ, వెంకట్‌రెడ్డి, రాములు, బాలయ్య,చిన్నరాములు, మల్లేష్, వెంకటయ్య, పెద్ద నారాయాణ, తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ మార్కెట్‌లో నిరసన తెలుపుతున్న జిల్లా రైతు సంఘం నాయకులు

## విద్యారంగం సమస్యలను పరిష్కరించాలి

**వనపర్తి టౌన్,జనవరి 25 ప్రభాతవార్త:** అచల భారత విద్యార్థి పరిషత్ వనపర్తి శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెన్స్ ముందు రోడ్ పైన ఏబీవీపీ మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కన్వీనర్ జగదీశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న రూ.2,200కోట్ల స్కాలర్‌షిప్ లు ఇంతవరకు విడుదల చేయకుండా ప్రభుత్వం, విద్యారంగం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ స్కారల్‌షిప్ లను విడుదల చేయకుండా విద్యార్థులను రోడ్లమీద పడేసిన పరిస్థితి నేడు తెలంగాణ రాష్ట్రంలో కనబడుతుందని అన్నారు. సంక్షేమ హాస్టల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ గురించి హైకోర్టు జడ్జితో విచారణ జరిపించి నిందితులను కఠినంగా చర్యలు తీసుకోని శిక్షించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. కార్పోరేట్ కళాశాలలకు వత్తాసు పలుకుతూ ఇష్టానుసారంగా పెంచినటువంటి ఇంజనీరింగ్ ఫీజులను తగ్గించి ప్రభుత్వమే పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించాలని అన్నారు. నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరి పడిపోయే స్థితిలో తెలంగాణ రాష్ట్రంలో మనకు కనిపిస్తుందని అన్నారు. విద్యార్థులకు కనీసం మౌలిక సదుపాయాలు లేక ఇకే బాత్ రూంని కళాశాల మొత్తం ఉపయోగించుకునే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ కళాశాలల పరిస్థితి నెలకొన్నాయి. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లక్ష ఉద్యోగాల నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 300 గురుకులాల నూతన సొంత భవనాలు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నేడు తెలంగాణ రాష్ట్రంలో కనబడుతుందని కావున వెంటనే వెంటనే అన్ని గురుకులాల నూతన భవనాలను నిర్మించి కనీస మౌలిక వసతులు కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బాలకృష్ణ, అంబేద్కర్ జోనల్ ఇంచార్జ్ కేదరనాథ్, నగర సంయుక్త కార్యదర్శి శివ సెంట్రల్ జోనల్ ఇంచార్జ్ వంశీ, విద్యార్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రోడ్డుపై మానవహారం నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

### పెద్దగూడెంలో రోయ్యల రమేష్ ఆధ్వర్యంలో

## యూత్ జోడో బూత్ జూడో కార్యక్రమం

**వనపర్తి రూరల్,జనవరి 25 ప్రభాతవార్త:** వనపర్తి మండలంలోని పెద్దగూడెం గ్రామంలో వనపర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రొయ్యల రమేష్ ఆధ్వర్యంలో యూడ్ జోడో బూత్ జూడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం పోలీస్ నియామకాలలో కానిస్టుబుల్, ఎస్ఐ అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ పెద్దగూడెం గ్రామంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పిలుపుమేరకు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పాండుసాగర్, వనపర్తి అసెంబ్లీ ప్రెసిడెంట్ ఆవుల రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్, శ్రీరంగాపురం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్న గౌడు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ శంకర్ యాదవ్, దేవేందర్, పెద్దగూడెం పై గడ్డ తాండా గ్రామంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్ల కొండన్న, మాజీ సర్పంచ్ గోకంవెంకటయ్య, రొయ్యల శివ, ఎండి ఇసాక్, గుబ్బారి నాగన్న, గొబ్బూరి నాగేంద్రం,ధర్మోజిరావు,యూత్ కాంగ్రెస్ నాయకులు మండ్ల శివ కుమార్, నెల్లూరు మన్యం, కటిక రాజు, గుండాల రాజు, మాందాపూర్ వేణు, నాయిని చంద్రశేఖర్, మాందాపూర్ బాలకృష్ణ, ఇస్మాయిల్, రామాంజి, సింగనమోని సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



**అమరచింత,జనవరి 25 ప్రభాతవార్త:** రైతులు పండించిన పంట లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు గిట్టుబాటు ధర కల్పిం చాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి.వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ రైతులకు నష్టం జరిగే విధంగా కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా వ్యతిరేక బిల్లులకు పోరాడి అమలయిన కుటుం బాలకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జర గాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న వనపర్తి జిల్లా కేంద్రంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్నామని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన రైతులను కోరారు. శివ, రమేష్, అశోక్, వేణు లు పాల్గొన్నారు.

## వీపనగండ్ల ఎంపీటీసీకి డాక్టరేట్ పట్టా

**వీపనగండ్ల,జనవరి 25 ప్రభాతవార్త:** వీపనగండ్ల ఎంపీటీసీ వనపర్తి జిల్లా ఫోరం అధ్యక్షులు వెంకటేష్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పట్టా తీసుకోవడం జరిగింది. ఎరిగేషన్ ఆఫ్ తెలంగాణ అనే టాపిక్ లో ప్రొఫెసర్ ఎ.లక్ష్మీ గౌడ్ ఆధ్వర్యంలో వెంకటేష్ పట్టా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు వివిధ పార్టీల నేతలు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటు హక్కును ప్రజలు నిజాయితీగా సద్వినియోగం చేసుకోవాలి

**అమరచింత,జనవరి 25 ప్రభాతవార్త:** ఓటు హక్కును ప్రజలు నిజాయితీగా ఎన్నికలలో సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సెన్ వి.మంగమ్మ మండల తహసిల్దార్ షేక్ చాంద్‌పాష అన్నారు. బుధవారం జాతీయ ఓటర్స్ డే సందర్భంగా అమరచింత పురపాలక కార్యాలయం దగ్గర మున్సిపల్ చైపర్సెన్ వి.మంగమ్మ ప్రతిజ్ఞ చేశారు. అలాగే మండల తహసల్దిర్ కార్యాలయ ఆవరణలో బీఎల్‌ఓలు ప్రత్యేకంగా ముగ్గులు వేసి ఓటర్ దినోత్సవం జరుపుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ జీఎస్ గోపి,కమీషనర్ మహ్మద్‌ఖాజా, అంగన్వాడీటీచర్లు,ఆర్ఐ గోపాల్,బీఎల్‌ఓ లు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నాయకులు పుట్టపాకుల రవి 5వ వర్ధంతి



**వనపర్తి టౌన్,జనవరి 25 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పుట్టపాకుల రవి 5వ వర్ధంతి సందర్భంగా అచలపక్షం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ రవి స్నేహం కోసం ఎంత దూరమైన వెళ్లేవారని సుదీర్ఘ రాజకీయ జీవితం గడిపిన రవి మాలాంటి నాయకులకు సలహాలు ఇచ్చి మా ఉన్నతికి తోడుపడ్డారని అన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ధైర్యంగా ఎదుర్కొన్నారని అన్నారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో రవి సతీమణి పార్వతమ్మ, కుమారుడు కౌన్సిలర్ మహేష్, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తైలం శంకర్, శ్రీనివాస్ గౌడ్,టీడీపీ అధ్యక్షులు నందిమల్ల అశోక్, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్లు తిరుమల్, నందిమల్ల శారద పాల్గొన్నారు.

## సీఐ ప్రవీణ్ కుమార్ సేవలు అభినందనీయం

**వనపర్తి టౌన్,జనవరి 25 ప్రభాతవార్త :** వనపర్తి నుండి రాచకొండ కమీషనరేట్ కు బదిలీపై వెళ్తున్న సీఐ ప్రవీణ్ కుమార్ ని బుధవారం అచలపక్ష ఐక్యవేదిక నాయకులు ఆయనను శాలువా, పూలమాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అచలపక్ష నాయకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా వనపర్తి సీఐగా ప్రజలకు ఎన్నో సేవలు చేసి మంచిపేరు తెచ్చుకున్న ప్రవీణ్ కుమార్ ను వారు అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదులు అధిరోహించి వనపర్తి ప్రాంతానికి ఉన్నత స్థాయిలో వచ్చి తన సేవలు అందించాలని వారు కోరారు. ప్రజలు కోరుకునేది ఇలాంటి ఆఫీసర్లనేనని, ప్రభుత్వం నేడు ఫ్రెండ్లీ పోలీస్ అని పెట్టి ఇలాంటి ఆఫీసర్లు ప్రజలకు దగ్గరగా చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, బాలు తదితరులు పాల్గొన్నారు.